# జనపదం
J A N A P A D H A M

హైదరాబాద్ | శనివారం 17 ఆగస్టు 2024

తెలుగు దినపత్రిక


## మోగిన నగారా..

- జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- మూడు విడతలుగా ఎలక్షన్లు..
- హర్యానాలో ఒకే దఫాలో కంప్లీట్..
- అక్టోబర్ 4 న ఫలితాల వెల్లడి..
- లోక్ సభ 2024 ఎన్నికల ప్రపంచంలోనే అతిపెద్ద ప్రక్రియ..
- ప్రజలు హింసకు బదులు ఓటునే వినియోగించుకున్నారు..
- చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్

2





# ఎక్కే మెట్టు దిగే మెట్టు

## 20 వ సారి ఢిల్లీకి సీఎం

### హై కమాండ్ కు ప్రోగ్రెస్ కార్డు
### రుణ మాఫీ రికార్డ్ అని రిపోర్ట్
### కృతజ్ఞత సభకు ఆహ్వానం
### సోనియా, ఖర్గే హాజరు
### 20 లేదా 24 న రాష్ట్రానికి సోనియా..

**జనపదం, ఢిల్లీ :**

అధికారం చేపట్టి కేవలం ఎనిమిది నెలలు. ఇప్పటి వరకు హస్తినాకు 20 సార్లు వెళ్లొచ్చిన చరిత్ర. డైరెక్షన్ అక్కడి నుంచి యాక్షన్ మాత్రమే ఇక్కడ అనే నానుడిని సీఎం రేవంత్ కూడా అక్షరాల నిజం చేస్తున్న ఆనవాళ్లే. నామినేటెడ్., మంత్రి వర్గ విస్తరణ., పీసీసీ చీఫ్ వంటి పదవుల నియామకాలపై తర్జనభర్జన కోసం సీఎం ఢిల్లీ వెళ్తున్నారని బయటకు ప్రచారం ఉన్నా, అంతర్గతంగా తన అనుయాయులు, నమ్మొచ్చిన వారికి అన్యాయం జరగకుండా చేయాలనే దీర్ఘాలోచనతో వెళ్తున్నాడని సీఎం సమీపులు పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి ఎక్కేమెట్టు, దిగే మెట్టు రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసే సాకుతో తన వారిని కూడా కాపాడుకోవాలనే ముందు చూపు ఉన్నదని పేర్కొంటున్నారు.

**హై కమాండ్ కు ప్రోగ్రెస్ కార్డు..**

తనపై ఎంతో నమ్మకంతో పీసీసీ ఇచ్చిన అధినేతకు సీఎం ఎప్పటికీ అనుంగుడిగానే వ్యవహరిస్తున్నారు. పార్టీలో ఎందరో సీనియర్లు, అందునా పార్టీ తప్ప మరే పార్టీవైపు కూడా చూడని కరుడుగట్టిన నేతలున్నా పీసీసీ గా రేవంత్ కు ఇవ్వడం నిజంగా సోనియా, రాహుల్ సాహసమే అని చెప్పొచ్చు. అంతటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతలు అప్పగించిన ......(తరువాయి 3లో)

## టార్గెట్ తన్నీరు..

- మాజీ మంత్రి హరీష్ పై హస్తం నేతలు ఫైర్..
- రాజీనామా చేయాలని డిమాండ్..
- ఫ్లెక్సీలతో ఆక్రోశం వెల్లగక్కుతూ నిరసన..
- రుణమాఫీ.. రాజీనామా.. ఇష్యూలపై ప్రశ్నల వర్షం..
- రాజధాని తో పాటు సిద్దిపేటలో రాత్రికి రాత్రి వెలసిన ఫ్లెక్సీలు..


2




## ఉత్తమ తెలుగు చిత్రం కార్తికేయ 2

- 70వ సినీ జాతీయ అవార్డుల ప్రకటన..
- 28 భాషల్లో 300 పైకి చిత్రాల నామినేట్..
- ఉత్తమ సినిమా కాంతారా..
- నటుడిగా రిషబ్ శెట్టి..
- నటి విభాగంలో ఇద్దరికి..

4




చీల్చి చెండాడుతున్నరు. చెండిని కొట్టినట్టు కొడుతున్నరు. ఎటు వైపైతే అటు, ఎవరికి వైపైతే వాళ్లు చెడుగుడు చెడుగుడు ఆడుతున్నరు. నిజమెంతో.., అబద్ధమెంతోగానీ అట్నుంచి ఇటు, ఇట్నుంచి అటు.. ఎవరిష్టమున్నట్టు వాళ్లు తంతనే ఉన్నరు. అక్కరట్లున్నదో.., లేదంటే వాళ్ల కష్టాలు వీళ్లకు సంబురమనిస్తున్నయోగానీ నోటికొచ్చినట్టు మాట్లాడుతనే ఉన్నారు. ఎదుటోడు అన్నప్పుడు మనమెందుకు ఊర్కోవాలనో.., వాళ్లొక్కటంటే మనం పదనాలనో గానీ కాంగ్రెస్ అండ్ కమలం గులాబీతో గేమ్ ఆడుతున్నయి. బీఆర్ఎస్ విలీనం బీజేపీతోనే అని రేవంత్ ఢిల్లీలో చిట్ చాట్ చేస్తే.., పీసీసీ ఛీఫ్ కేటీఆర్ అని బండి ఏకంగా డిక్లరేషనే ఇచ్చేశాడు. ఇవన్నీ జోస్యాలా.., జరుగబోయేటివా.. భవిష్యత్తే తేల్చాలిగానీ కష్టాల్లో ఉన్న కారును జాతీయ పార్టీలు చెడామడా ఆడేసుకుంటున్నాయి. విలీనం ఎప్పుడో, పదవులు పొందేది ఎన్నటికోగానీ కేసీఆర్ ను గవర్నర్ గా., కేటీఆర్ ను కేంద్ర మంత్రిగానో లేదంటే పీసీసీ ఛీఫ్ గానో.., హరీష్ అసెంబ్లీ వ్యవహారాలు చూసేవాడిగా చూడబోతున్నామా.., కవితకు బెయిల్ కూడా వెన్వెంటనే రాబోతోందా....?!

# విలీనం..

## గేమ్ విత్ గులాబీ.. ఆటాడుకుంటున్న హస్తం, కమలం..

- కాంగ్రెస్ లో కలుస్తుందంటున్న బండి..
- బీజేపీలో చేరబోతుందని సీఎం..
- పార్టీలే పోస్టులిచ్చేస్తున్న విచిత్రం..
- గవర్నర్ గా కేసీఆర్.. కేంద్ర మంత్రిగా కేటీఆర్..
- కవితకు బెయిల్..!, హరీష్ కు అసెంబ్లీ వ్యవహారాలు..
- మెర్జింగ్ మానియా..?

**జనపదం, హైదరాబాద్ బ్యూరో**

బీఆర్ఎస్ ను అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ ఆటాడుకుంటున్నాయి. భారత రాష్ట్ర సమితి త్వరలోనే బీజేపీలో విలీనం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి బాంబు పేల్చుతూనే ఉన్నారు. రాష్ట్రంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న గులాబీ గట్టెక్కాలంటే తప్పనిసరి పరిస్థితుల్లో కమలాన్ని ఆశ్రయించాల్సిన అవసరం ఆ పార్టీకి ఉందని సీఎం సందర్భం వచ్చిన ప్రతిసారి చెబుతూనే ఉన్నారు. కూతురు కవితకు బెయిల్ రావాలంటే మోదీని ప్రసన్నం చేసుకోవాల్సిన అవసరం కేసీఆర్ కు తప్పని సరైందని పేర్కొంటున్నారు. అందుకే సైలెంట్ గా సంప్రదింపులు జరుగుతున్నాయని, ఏదో ఒక రోజు బీఆర్ఎస్ శ్రేణులకు చావుకబురు సల్లగా చెప్పినట్టుగా విలీనం వార్తను చెప్పబోతున్నారని ఆయన కుండబద్దలు కొడుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ తో బీఆర్ఎస్ చెలిమి విలీనం దిశగా దారులు వేయబోతోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొంటున్నారు. రాష్ట్రావిర్భావం సందర్భంగా కేసీఆర్ సోనియా గాంధీతో చెప్పినట్టుగానే ప్రస్తుత తరుణంలో ......(తరువాయి 3లో)

## కాంగ్రెస్ లోకి కారు..



- బీఆర్ఎస్ విలీనం తథ్యం..
- పెద్దలందరికీ పదవుల పంపకం ఆల్రెడీ అయ్యింది..
- కేసీఆర్ కు ఏఐసీసీ, కేటీఆర్ పీసీసీ చీఫ్..?
- కవితకు రాజ్యసభ సీటు..?
- కవిత బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధం..?
- విలీనం చేసుకుంటే బెయిల్ వస్తుందనడం మూర్ఖత్వం

3

## కలవడం ఖాయం..

- బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనం పక్కా..
- గవర్నర్ గా కేసీఆర్..
- కేంద్ర మంత్రిగా కేటీఆర్..
- అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా హరీశ్..
- విలీనం తర్వాత కవితకు బెయిల్..
- చిట్ చాట్ లో సీఎం రేవంత్ రెడ్డి



2



- రుణమాఫీపై పూటకో అబద్ధమా..?
- సగం చేసి సంపూర్ణం అంటవా..?
- కొడంగల్ లో ఓడితే సన్యాసం తీసుకుంటా అన్న సన్నాసి నీవుకాదా..?
- సీఎం రేవంత్ పై కేటీఆర్ ఫైర్...
- దమ్ముంటే తన సవాల్ స్వీకరించాలని డిమాండ్..

# కొడంగల్ రా కుల్లబొడుస్తరు..

## ఎవరేందో అక్కడి రైతులే చెప్తరు..

**జనపదం, బ్యూరో :**

'సీఎం రేవంత్ రెడ్డి భద్రత లేకుండా కొడంగల్ నియోజక వర్గానికి రావాలని, నేనూ వస్తా... ఒక్క ఊర్లో వంద శాతం రుణమాఫీ జరిగిందని రైతులు చెబితే అక్కడే రాజీనామా చేస్తా. రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా...'' మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రుణమాఫీపై రోజుకో మాట మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్ లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా చేయకుండానే సంపూర్ణంగా ......(తరువాయి 2లో)



# ఎట్టకేలకు...

## ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీ ఖాన్

- స్టే విధించిన అత్యున్నత న్యాయస్థానం..
- లైన్ క్లియర్ కావడంతో కాంగ్రెస్ సంబురాలు..
- గవర్నర్ కోటా కింద ఇద్దరి నియామకం
- ప్రమాణస్వీకారం చేయించిన మండలి చైర్మన్ గుత్తా

2

**ఉద్యమానికి దక్కిన గౌరవమన్న కోదండరాం..**



## బ్రేక్.. షేక్..

- సారీ చెప్పినా ససేమిరా..
- కేటీఆర్ పై కాంగ్రెస్ నేతల ఫైర్..
- మహిళలను కించ పర్చడం బాధాకరమని మండిపాటు..
- బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్..
- ట్విట్టర్, ప్రెస్ మీట్ లో సారీ చెబితే సరిపోద్దా అని మంత్రులు సురేఖ, సీతక్క ఆగ్రహం..
- కేటీఆర్ కు మహిళా కమిషన్ నోటీసులు...

2

## 24 గంటలు వైద్య సేవలు బంద్

- అత్యవసరానికి మినహాయింపు..
- ప్రకటించిన ఐఎంఏ
- కోల్ కతాలో ట్రైనీ డాక్టర్‌పై హత్యా చారానికి నిరసన ..
- రాష్ట్రంలో అశాంతిని సృష్టించడానికే : మమత

3



# కొడంగల్ రా కుల్లబొడుస్తరు..

**(మొదటిపేజీ తరువాయి)** మాఫీ చేశామని చెప్పడం దిగజారుడుతనానికి నిదర్శనమని, రైతులను మోసం చేసిన సీఎంపై చీటింగ్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు.

**అతి పెద్ద మోసంతో సీఎం రికార్డు..**

దేశంలోనే అతి పెద్ద మోసం కాంగ్రెస్ సర్కార్ చేసిన రైతు రుణమాఫీ అని కేటీఆర్ విమర్శించారు. రుణమాఫీ పేరుతో చేసిన మోసాన్ని కప్పిపుచ్చుకునేందుకు రేవంత్ రంకెలు వేస్తున్నారని, తెలంగాణలో అప్పులు తీసుకున్న రైతుల్లో సగం మందికి కూడా మాఫీ కాలేదని తెలిపారు. ఒకే సంతకంతో డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని మాట తప్పారని విమర్శించారు. తొలుత రూ.40 వేల కోట్లతో మాఫీ అంచనాలు వేసి ఇప్పుడు కేవలం రూ.27 వేల కోట్లకే పరిమితం చేయడం ఏంటని ప్రశ్నించారు. జూలై రాగానే లబ్ధిదారుల్లో సగానికి పైగా రైతులకు కోత విధించి మాఫీ అమలు చేశారన్నారు. అంతెందుకు మొన్నటి రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డి పర్యటన విజయవంతం కాగా, రేవంత్ పర్యటన ఫైయిల్యూర్ అయిందని ఆ కోపంతోనే రేవంత్ రంకెలు వేస్తున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు.

**అమలులో కోతలు..**

రూ.31వేల కోట్లు రుణమాఫీ అని కేబినెట్ తీర్మానం చేసి, అమలులో ఆంక్షలు, కోతలు పెట్టారని దుయ్యబట్టారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ అన్నట్లుగా రేవంత్ పరిస్థితి ఉందన్నారు. 60శాతం రైతులకు ఎగ్గొట్టి 40శాతం మాఫీ చేసి వంద శాతం చేశామని చెబుతున్నారన్నారు. అంకెలు మార్చి రంకెలు వేస్తూ, కేసీఆర్‌పై ద్వేషం సకల జనులకు మోసం ఇది రేవంత్ విధానంగా మార్చుకున్నారన్నారు. నిన్నటి వరకు 17, 934 కోట్లు మాత్రమే రుణమాఫీ జరిగిందని, 22 లక్షల 37 వేల 840 మందికి మాత్రమే రుణమాఫీ అయిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడూ రుణమాఫీ చేశామని, రైతుబంధు ఇచ్చామని, ఆ పథకాలకు తమ ప్రభుత్వం రైతుల కోసం రూ.లక్ష కోట్లు వెచ్చించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చింది కేవలం 17 వేల కోట్లేనని, పైగా, వానా కాలం ఇవ్వాల్సిన రైతు బంధు ఇవ్వలేదని దుయ్యబట్టారు.

**అడుగుదాం పదా..**

రేవంత్ మానసిక స్థితిపై తనకు అనుమానం ఉందని, ఎక్కడైనా చూపించాలని కుటుంబ సభ్యులకు విన్నవించుకున్నారు. రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హరీశ్ రావు అడిగితే రాజీనామా చేయాలని కొందరు సన్నాసులు హరీష్ ఫ్లెక్సీలు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. 8 నెలల్లో 19 సార్లు ఢిల్లీకి వెళ్లిన రికార్డు రేవంత్ పేరిట ఉందని, కేసీఆర్ పదేళ్లలో కూడా అన్ని సార్లు వెళ్లలేదన్నారు. ఒక్క మహబూబ్ నగర్ జిల్లాలోనే ఇంకా లక్షమంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని, సీఎం జిల్లాలో 41 శాతం, డిప్యూటీ సీఎం జిల్లాలో 30 శాతం రుణమాఫీ జరిగిందన్నారు. గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరిస్తామని, ప్రభుత్వానికి, గవర్నర్ కు వివరాలు ఇస్తామని, అవసరమైతే కోర్టుకు వెళతామని కేటీఆర్ పేర్కొన్నారు.




# మోగిన నగారా..

- జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- మూడు విడతలుగా ఎలక్షన్లు..
- హర్యానాలో ఒకే దఫాలో కంప్లీట్..
- అక్టోబర్ 4 న ఫలితాల వెల్లడి..
- లోక్ సభ 2024 ఎన్నికల ప్రపంచంలోనే అతిపెద్ద ప్రక్రియ..
- ప్రజలు హింసకు బదులు ఓటునే వినియోగించుకున్నారు..
- చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్

**జనపదం, ఢిల్లీ** : దేశంలో మరోసారి ఎన్నికల నగారా మోగింది. పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. హర్యానా, జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్ విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1వ తేదీన జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. హర్యానా అసెంబ్లీకి ఒకే దశలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. మొత్తం 90 స్థానాలకు అక్టోబర్ 1న పోలింగ్ జరుపనున్నారు.

**అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ..**

ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ '2024 లోక్‌సభ ఎన్నికలు ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ అన్నారు. దేశవ్యాప్తంగా యువత మొదలుకుని వృద్ధుల వరకు భారీ సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. ముఖ్యంగా జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో అక్కడి ఓటర్లు చైతన్యం చూపించారని, ఈసారి హింసను పక్కనపెట్టి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకే మొగ్గు చూపారన్నారు.

**90 స్థానాలు..**

జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని రాజీవ్ కుమార్ తెలిపారు. వాటిలో 74 జనరల్, ఎస్సీ–7, ఎస్టీ–9 స్థానాలన్నారు. మొత్తం 87.09 లక్షల మంది ఓటర్లు ఉండగా, 44.46 లక్షల మంది పురుషులు, 42.62 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. 3.71 లక్షల మంది మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని, 20.7 లక్షల మంది యువ ఓటర్లని రాజీవ్ కుమార్ వివరించారు. ఓటర్ల తుది జాబితాను 19న అమర్‌నాథ్ యాత్ర ముగిన తర్వాత ఆగస్టు 20న ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు.




# టార్గెట్ తన్నీరు..

- మాజీ మంత్రి హరీష్ పై హస్తం నేతలు ఫైర్..
- రాజీనామా చేయాలని డిమాండ్..
- ఫ్లెక్సీలతో ఆక్రోశం వెల్లగక్కుతూ నిరసన..
- రుణమాఫీ.. రాజీనామా.. ఇష్యూలపై ప్రశ్నల వర్షం..
- రాజధాని తో పాటు సిద్దిపేటలో రాత్రికి రాత్రి వెలిసిన ఫ్లెక్సీలు..

**జనపదం, హైదరాబాద్** : మాజీ మంత్రి హరీష్ రావుపై కాంగ్రెస్ నేతలు విరుచుకుపడుతున్నారు. రుణమాఫీ విషయమై గతంలో హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరిన విషయం తెలిసిందే. అన్నదాతలకు మాఫీ అనుకున్న విధంగా జరిపితే రాజీనామా చేస్తానన్న ఆయన మాటలను గుర్తు చేస్తూ ట్రోల్ చేస్తున్నారు. ఆగస్టు 15వ తేదీతో మూడు విడతల్లో రూ.2 లక్షల రుణాలను మాఫీ చేశామని ప్రకటించిన సీఎం రేవంత్ ఆ వెంటనే హరీశ్ రావుపై విరుచుకు పడ్డారు. వైరా వేదికగా సీతారామా ప్రాజెక్టు ప్రారంభోత్సవంలోనే మాజీ మంత్రిపై చెలరేగిపోయారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా నోటికొచ్చినట్టు మాట్లాడారు. హరీష్ కు సిగ్గు, శరం, మానం ఉంటే వెంటనే రాజీనామా చేయాలని రైతులతో ఏర్పాటు చేసిన సభలోనే సవాల్ విసిరారు. హరీశ్ రావు తన మామ కేసీఆర్ మాదిరి లాంటోడు అని అనుకోవడం లేదని, నిజంగా మాట మీద నిలబడే వ్యక్తిగా భావిస్తున్నట్టు సెటైర్లు వేశారు.

**సీఎం మాటలతో రెచ్చిపోయిన కేడర్..**

స్వయంగా సీఎం స్థాయి వ్యక్తే బహిరంగ సభలో హరీష్ పై విరుచుకుపడిన తీరుతో యావత్ పార్టీ రెచ్చిపోయింది. ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులు సమావేశాలు ఏర్పాటు చేసి హరీశ్ రావుపై మండిపడ్డారు. మాటనిలబెట్టుకోవడం చేతకాకపోతే నోరు మెదపకుండా కూర్చోవాలని, చేసే ప్రభుత్వానికి వంకలు పెట్టడం ఆయన లాంటి వారికి సరికాదని హితువు పలిన సంఘటనలూ ఉన్నాయి. మరికొంద రైతే అధికారంలో కన్నూమిన్ను కానకుండా ప్రవర్తించిన వారంతా ఇప్పుడు నీతి సుద్దులు చెప్పేవారయ్యారని పరోక్షంగా ఎగతాళిగా మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా హరీశ్ ప్లెక్సీలను దహనం చేయడమే కాకుండా నిరసన ప్రదర్శనలకు సైతం దిగారు.

**ఫ్లెక్సీల కలకలం..**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై ఫ్లెక్సీల కలకలం రేపుతున్నాయి. '' దమ్ముంటే రాజీనామా చెయ్.. రుణ మాఫీ అయి పాయే.. నీ రాజీనామా ఏడ బాయే.. అగ్గిపెట్ట హరీశ్ రావు..'' అని రాసి ఉన్న ఫ్లెక్సీ లను సికింద్రాబాద్, ప్యాట్నీ, ప్యారడైజ్, రసూల్ పుర, బేగంపేట్, పంజాగుట్ట సహా పలు ప్రాంతాల్లో వెలిశాయి. గురువారం రాత్రికి రాత్రే మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అభిమానుల పేరిట ఈ ఫ్లెక్సీలు రాజకీయంగా కలకలం రేపాయి. హరీశ్ రావు వెంటనే రాజీనామా చేయాలని, మాటనిలబెట్టుకుని ప్రజల ముందుకు రావాలని డిమాండ్ చేశారు. అలాగే సిద్దిపేట జిల్లాలో, పట్టణంలో కూడా హరీష్ రావు ఫ్లెక్సీల కలకలం రేపింది. ఆయా చోట్ల దమ్ముంటే వెంటనే రాజీనామా చేయాలని నిలదీసిన రాతలే దర్శనమిచ్చాయి. ఏదిఏమైనా ఇప్పుడు రాష్ట్రంలో రుణమాఫీ విషయమై అటు అధికార, ప్రతిపక్షాల మధ్య యుద్ధం తారాస్థాయికి చేరింది. కోతలతో కార్యం వెల్లదీశారని హరీష్ రావు, కేటీఆర్ వంటి నేతలు ఆరోపిస్తుండగా, చేసిన పనిని జీర్ణించుకోలేక అవాకులు, చెవాకులు పేలుతున్నారని హస్తం నాయకులు ఖండనలు ఇస్తున్నారు.

# ఎట్టకేలకు...

- ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీ ఖాన్
- స్టే విధించిన అత్యున్నత న్యాయస్థానం..
- లైన్ క్లియర్ కావడంతో కాంగ్రెస్ సంబురాలు..

**గవర్నర్ కోటా కింద ఇద్దరి నియామకం**

- ప్రమాణస్వీకారం చేయించిన మండలి చైర్మన్ గుత్తా
- ఉద్యమానికి దక్కిన గౌరవమన్న కోదండరాం..



**జనపదం, బ్యూరో** : తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాం, సియాసత్ ఎడిటర్ అమీర్ అలీఖాన్ ఎట్టకేలకు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ కోటాలో కాంగ్రెస్ సర్కార్ ప్రకటించిన అభ్యర్థిత్వాల ప్రక్రియను పెండింగ్ లో పెట్టిన హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు ఈ నెల 14న స్టే విధించిన విషయం తెలిసిందే. దీంతో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుక్రవారం తన ఛాంబర్ లో ఇరువురితో ప్రమాణం చేయించారు. కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, విప్ బీర్ల ఐలయ్య యాదవ్, ఎమ్మెల్సీ మహేశ్ కూమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

**సుప్రీంకోర్టు స్టే..**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై రాష్ట్ర హైకోర్టు ఈ ఏడాది మార్చి 7వ తేదీన ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు ఈ నెల 14న స్టే విధించింది. దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించాలంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గతేడాది జులైలో చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ తమిళిసై రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఈ ఏడాది జనవరిలో ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌ను ఆ స్థానాల్లో ఎమ్మెల్సీలుగా నియమించింది. దీంతో హైకోర్టు దానికి బ్రేక్ వేసింది. కోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం ధర్మాసనాన్ని ఆశ్రయించింది. దీంతో అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం హైకోర్టు తీర్పుపై స్టే ఉత్తర్వులిచ్చింది. ఆ స్థానాల్లో కొత్తవారి భర్తీని నిలిపివేయాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని తోసిపుచ్చింది. కొత్తవారి నియామకాలను ఆపలేమని తేల్చి చెప్పింది. దీంతో కోదండరాం, అమీర్ అలీ ఖాన్ పదవులకు లైన్ క్లియర్ అయింది. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మీడియాతో మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం అమరవీరుల ఆకాంక్షల మేరకు పని చేస్తానని చెప్పారు. ఉద్యమ వీరుల బలిదానాలతోనే తాము ఈ స్థానంలో ఉన్నట్లు గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆయన దీన్ని అదనపు బాధ్యతగా మాత్రమే భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

# సారీ చెప్పినా ససేమిరా..

- కేటీఆర్ పై కాంగ్రెస్ నేతల ఫైర్..
- మహిళలను కించపర్చడం బాధాకరమని మండిపాటు..
- బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్..
- ట్విట్టర్, ప్రెస్ మీట్ లో చెపితే సరిపోద్దా అని ఆగ్రహం...
- అలవాటున్నవారే అలా మాట్లాడుతారు : మంత్రి సురేఖ
- క్షమాపణ చెప్పాల్సిందే : మంత్రి సీతక్క



**జనపదం, హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ లో మహిళలు బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు చేసుకోవచ్చంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. తానేదో యథాలాపంగా అన్నానే తప్ప కావాలని చేసిన వ్యాఖ్యలు కాదని కేటీఆర్ ట్విట్టర్, ప్రెస్ మీట్ ల ద్వారా చింతించినా లొల్లిమాత్రం చల్లారడం లేదు. మహిళలను కించపరిచేలా మాట్లాడడం విచారకమని, చదువుకున్న చదువుకు అర్థం ఇదేనా.. అని హస్తం శ్రేణులు దుయ్యబడుతున్నాయి. బహిరంగంగా కేటీఆర్ క్షమాపన కోరాలని డిమాండ్ చేస్తున్నాయ. ఈ విషయమై మంత్రులు సురేఖ, సీతక్క తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకానొక కార్యక్రమంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ విచారం వ్యక్తం చేసినంత మాత్రాన మహిళా సమాజం ఆ వ్యాఖ్యలను మరిచిపోదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని ఉద్దేశించి బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు చేసుకొమ్మని కేటీఆర్ అనడం బాధించిందన్నారు. కెటిఆర్ వ్యాఖ్యల పై తెలంగాణ వ్యాప్తంగా మహిళలు బాధతో పాటు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్టీనేతల ముందు బహిరంగంగా చేసిన వ్యాఖ్యలకు బహిరంగంగానే మీడియాముఖంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని మంత్రి సురేఖ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నిరంకుశ విధానాలతో విసిగి వేసారిన ప్రజలు అధికారాన్ని దూరం చేసిన బిఆర్ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదని అన్నారు. క్లబ్బుల్లో, పబ్బుల్లో బ్రేక్ డ్యాన్సులు చేసిన చరిత్ర నీకుండవచ్చు గానీ, మహిళా సమాజాన్ని నోటికొచ్చినట్లు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మంత్రి సురేఖ హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారిని అసెంబ్లీలో మహిళలను అవమానించారని బిఆర్ఎస్ చేసిన కుట్ర వికటించిందని మంత్రి సురేఖ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అహరహం శ్రమించి, బిఆర్ఎస్ కుట్రలను ఛేదించి కార్యకర్త నుంచి ముఖ్యమంత్రిగా ఎదిగాడని అన్నారు. అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లోకి రాలేదని అన్నారు. రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు.ఇప్పటికే మంత్రి సీతక్క కేటీఆర్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. కష్టజీవులను కించపరిచేలా మాట్లాడిని సంస్కృతి సరికాదని సూచించారు. మహిళల కోసం కాంగ్రెస్ సర్కార్ ప్రతిక్షణం పరితపిస్తుంటూ కాళ్లల్లో కట్టెపెట్టినట్టుగా వ్యవహరిస్తున్న బీఆర్ ఎస్ తీరును ఎండగట్టారు. కేటీఆట్ బహిరంగంగా క్షమాపన అడిగితేనే మహిళా లోకం శాంతిస్తుందని సీతక్క అన్నారు.



# కలువడం ఖాయం..

- బీఆర్ఎస్ బీజేపీలో విలీనం..
- కేసీఆర్ గవర్నర్., కేటీఆర్ సెంట్రల్ మినిష్టర్..
- కవితకు ఆ తర్వాతే బెయిలు..

**జనపదం, న్యూఢిల్లీ:** బీఆర్ ఎస్ పార్టీ బీజేపీలో కలవడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ చేశా రు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పార్టీ విలీనం తర్వాత కేసీఆర్ ఏదో ఓ రాష్ట్రానికి గవర్నర్ గా పదవి అలంకరిస్తారన్నారు. అలాగే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెంట్రల్ మినిష్టర్ గా పదవి దక్కించుకుంటారని, కేసీఆర్ మేనల్లుడు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతల స్వీకరణ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రాజ్యసభలో నలుగురు బీఆర్ఎస్ ఎంపీలున్నారని, విలీనం తర్వాత అంతా బీజేపీ ఎంపీలుగా మారుతారన్నారు. పార్టీ విలీనం తర్వాత లిక్కర్ స్కాంలో అభియోగాలు ఎదుర్కొంటూ తిహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వస్తుందని సీఎం చెప్పారు. ఎవరెన్ని చెప్పినా జరుగుబోయేది ఇదేనని, త్వరలోనే అంతా చూస్తారని సీఎం అన్నారు.

# పోస్టాఫీసులో భారీ కుంభకోణం..

- ఖాతాదారులు పొదుపు నగదులో అవకతవకలు
- రూ.10 లక్షల టోకరా..
- ప్రైవేట్ వ్యక్తి చేతివాటంతో అసలు సమస్య..

**జనపదం, ఖమ్మం** : ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని గొల్లపూడి బ్రాంచ్ పోస్ట్ ఆఫీసులో భారీ కుంభకోణం జరిగింది. ఖాతాదారులు డిపాజిట్ చేసిన పొదుపు నగదు (ఆర్డీ)లో భారీ ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయి. బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో ఖాతాదారులు చెల్లించిన పొదుపు నగదు 10 లక్షల రూపాయలకు ఓ ఉద్యోగి శఠగోపం పెట్టారు. పోస్ట్ మెన్ మేదూరి శ్రీనివాస రావు విధులను నిర్వహించకుండా తన స్థానంలో ప్రైవేటు వ్యక్తి వరికూటి ప్రవీణ్ కుమార్‌ను అనధికారికంగా నియమించుకుని పోస్టల్ కార్యకలాపాలను చేపడుతున్నారు. గ్రామంలోని సెంటర్‌లో తన కున్న ఎరువుల దుకాణం పక్కనే ఓ షెటర్‌లో ఆఫీస్‌ను ఏర్పాటు చేశారు.ఆ కార్యాలయం కేంద్రంగా ప్రైవేటు వ్యక్తి సుమారు సంవత్సర కాలంగా ఖాతాదారుల నుంచి రోజువారీ, నెలవారీగా వ స లు చేసిన పొదుపు సొమ్ము రూ.10 లక్షలను అప్పనంగా కాజేశాడు. వాస్తవానికి ఖాతాదారుల నుంచి వసూలు చేసిన నగదును సదరు పోస్ట్ మెన్ పోస్టల్ మెయిన్ బ్రాంచ్‌లో ఉన్న ఖాతాదారుల అకౌంట్లో జమ చేయాల్సి ఉంటుంది. అయితే, ఖాతాదారుల నుంచి ప్రైవేటు వ్యక్తి నగదు వసూలు చేసి వారి పాసు పుస్తకాల్లో నగదు వసూలు చేసినట్లుగా స్టాంప్ వేసి ఇచ్చాడు. ఖాతాదారుల్లో 30 శాతం మందికే పాస్ పుస్తకాలు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. మిగిలిన 70 శాతం మందికి పాస్ పుస్తకాలు మంజూరు చేయకుండానే నగదు వసూలు చేయడంతో అందరూ అవాక్కవుతున్నారు. అయితే వసూలు చేసిన నగదును మెయిన్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్‌లో ఖాతాదారుల అకౌంట్లలో కూడా జమ చేయలేదు. సుమారు 50 మంది నుంచి అలా వసూలు చేసిన రూ.10 లక్షల నగదును పోస్ట్ మెన్ అనధికారికంగా ఉద్యోగంలో పెట్టుకున్న ప్రైవేటు వ్యక్తి కాజేశాడనే విమర్శలు వినిపిస్తున్నాయి. విషయం తెలుసుకున్న పోస్టల్ జిల్లా ఉన్నతాధికారులు మధిర పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు, కలకోట బ్రాంచ్ పోస్టుమెన్లను విచారణకు ఆదేశించారు. దీంతో మూడు రోజులుగా గొల్లపూడి గ్రామంలో విచారణ జరుగుతోంది.

# నడ్డా ఇంట్లో ఎన్డీఏ కీలక భేటీ..

- పలు విషయాలపై విస్తృత చర్చ..
- విపక్షాలతో మైత్రిపై మరింత లోతు విశ్లేషణ..
- నేడు మరో సమావేశం.. హాజరు కానున్న పీఎం..
- నడ్డా వారుసుడి ఎంపికపై కసరత్తు..?

**జనపదం, న్యూ ఢిల్లీ** : బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఇంట్లో శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఎన్డీఏ కీలక సమావేశం జరిగింది. ప్రభుత్వ ఎజెండాలోని ముఖ్యమైన అంశాలపై చర్చించారు. గురువారం ఎర్రకోట నుంచి సెక్యులర్ సివిల్ కోడ్ గురించి ప్రధాని మోదీ మాట్లాడిన విషయం తెలిసిందే. దీనిపై టీడీపీ, జేడీయూ వంటి మిత్రపక్షాలు ప్రతిపాదనలు పెడితే పరిశీలిస్తామని చెప్పడంతో మిగతా రాజకీయ అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కాగా, శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి బీజేపీ జాతీయ నాయకుల సమావేశం జరుపనున్నట్టు తెలుస్తుండగా, దానికి ప్రధాని నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నట్టు సమాచారం. సమావేశం ముగిశాక ప్రధాని మోదీ జాతీయ నాయకులను మార్గదర్శక ప్రసంగం చేస్తారు.

**చర్చించే అంశాలు..**

దీనిని సంస్థాగత విషయాల కోణం నుంచి చూస్తే చాలా ముఖ్యమైనది పేర్కొంటున్నారు. ఈ సమావేశంలో రెండు కీలక అంశాలపై చర్చించే అవకాశాలున్నాయి. దేశవ్యాప్త సభ్యత్వ ప్రచారం, సంస్థాగత ఎన్నికలే ప్రధాన ఎజెండా చర్చించనున్నారు. సభ్యత్వ ప్రచారం పూర్తయిన తర్వాత బీజేపీ సంస్థాగత ఎన్నికలు నిర్వహించనున్నారు. మండల స్థాయినుంచి జాతీయ అధ్యక్షుడి వరకు ఈ ఎన్నికల జరుగుతుంది. డిసెంబర్ నాటికి సంస్థ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది.ఆ తర్వాత కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారని తెలుస్తోంద. ఏదిఏమైనా ప్రస్తుత బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం పూర్తయింది. కేంద్రంలో మంత్రిగా ఉన్న ఆయన స్థానంలో మరో అధ్యక్షుడు వచ్చే అవకాశం ఉంది.

# గచ్చిబౌలిలో డ్రగ్స్ పట్టివేత

- రూ.4 కోట్ల విలువైనవి అనుమానం..
- ఎనిమిది మంది అరెస్టు
- 620 గ్రాముల హెరాయిన్ సీజ్
- రాజస్థాన్ నుంచి హైదరాబాద్ కు రవాణా

**జనపదం, హైదరాబాద్** : హైదరాబాద్ లో డ్రగ్స్ దందా చేస్తున్న రాజస్థానీ గ్యాంగును శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. గచ్చిబౌలిలో తనిఖీలు చేస్తుండగా డ్రగ్స్ తరలిస్తున్న వ్యక్తులు పట్టుబడ్డారని ఎస్‌వోటీ పోలీసులు చెప్పారు. నిందితుల నుంచి 620 గ్రాముల హెరాయిన్ లభ్యమైందన్నారు. పట్టుబడ్డ హెరాయిన్ విలువ మార్కెట్లో రూ.4.34 కోట్లు ఉంటుందని వివరించారు.కాగా, రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి సమూలంగా నిర్మూలించేందుకు టాస్క్ ఫోర్స్, ఎస్‌వోటీ పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్, ఎయిర్ పోర్టులతో పాటు ప్రధాన కూడళ్లలోనూ సోదాలు చేస్తున్నారు. వాహనాలను, అనుమానితులను ఆపి తనిఖీ చేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఎస్‌వోటీ పోలీసులు గచ్చిబౌలిలోని టెలికాంనగర్‌లో నిర్వహించిన సోదాల్లో డ్రగ్ స్మగ్లర్లు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. రాజస్థాన్ నుంచి నగరానికి డ్రగ్స్ రవాణా చేసిన ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందులో నలుగురు రాజస్థాన్ కు చెందిన వారని తెలిపారు.



# 20 లేదా 24న రాష్ట్రానికి సోనియా, రాహుల్

- రాష్ట్ర సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ
- అదే రోజు వరంగల్ లో కాంగ్రెస్ రైతు కృతజ్ఞత సభ

**జనపదం, న్యూఢిల్లీ :** ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ నెల 20 లేదా 24న రాష్ట్రానికి రానున్న ఇరువురు అగ్రనేతలు రాష్ట్ర సచివాలయం ముందు ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. తర్వాత అదే రోజు వరంగల్ లో నిర్వహించతలపెట్టిన రైతు కృతజ్ఞత సభలో పాల్గొననున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పంట రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేసిన కాంగ్రెస్ సర్కార్.. వరంగల్ లో రైతు కృతజ్ఞతకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వరంగల్ సభ నిర్వహణ గురించి మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఆగస్టు 15లోగా రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి వరంగల్‌లో కృతజ్ఞత సభ నిర్వహిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆగస్టు 15న ఆ ప్రక్రియ ముగియడంతో సభ నిర్వహణపై కసరత్తు చేసిన సీఎం.. దానికి సోనియా, రాహుల్ గాంధీని ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఈనెల 15న ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం వారిని కలిసి సభకు రావాలని ఆహ్వానించారు. దీంతో ఈ నెల 20 లేదా 24న ఏదో ఒక తేదీలో సభ పెట్టుకోవాలని అగ్రనేతలు సీఎంకు సూచించినట్లు తెలిసింది. దీంతో ఆ మేరకు ప్రభుత్వం సభా ఏర్పాట్లలో నిమగ్నమైంది.



# దళిత మహిళపై థర్డ్ డిగ్రీ..

**డీఐ సహా నలుగురు కానిస్టేబుళ్లపై ఎఫ్ఐఆర్**

**జనపదం, బ్యూరో** : షాద్ నగర్ లో సునీత అనే దళిత మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలో పోలీసులపై తొలి కేసు నమోదైంది. సస్పెన్షన్ లో ఉన్న షాద్ నగర్ డీఐ రాంరెడ్డితోపాటు నలుగురు కానిస్టేబుళ్లపై ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం, ఉద్దేశపూర్వకంగా హింస, మారణాయుధాలతో దాడి తదితర సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలు సునీత ఆగస్టు11వ తేదీన ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదైంది. ఓ దొంగతనం కేసులో సునీతను పోలీస్ స్టేషన్ కు పిలిపించి తీవ్రంగా కొట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాశంగా మారింది. ఈ క్రమంలో ఏసీపీ రంగస్వామి ఘటనపై విచారణ జరిపారు. అనంతరం నివేదికను సైబరాబాద్ సీపీకి సమర్పించగా, నివేదిక ఆధారంగా డీఐతో పాటు ఉన్న కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

# ఎక్కే మెట్టు దిగే మెట్టు

**(మొదటిపేజీ తరువాయి)** హైకమాండ్ కు సీఎం కూడా ఎప్పుడూ విధేయుడిగానే వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ప్రోగ్రెస్ ను ఎప్పటికప్పుడు పైకి చేరవేస్తూ సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకెళ్తున్నారు. సీనియర్లతో ప్రమాదం ఉందని తెలిసినా పైనున్న వారితో సఖ్యత నెరుపుతూ పనులు చక్కబెట్టే దిశగా ఆయన ఆలోచన చేస్తున్నారు.

**రుణ మాఫీ రికార్డ్ అని రిపోర్ట్..**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా నిర్వహించిన సభలో రాహుల్ నోటి నుంచి రుణమాఫీ విషయమై రేవంత్ వివరాలను ప్రకటించిన విషయం తెలిసిందే. వరంగల్ వేదికగా జరిగిన కార్యక్రమంలో అన్నీ తానై రైతన్నల బాగోగులపై రాహుల్ తో చెప్పించిన ఆయన అనుకున్నట్టుగానే సీఎం హోదాలో రుణమాఫీని పరిపూర్ణం చేశారు. విమర్శలున్నా.. ఆ కార్యక్రమానికి ఆగస్టు 15తో తెర వేశారు. అంత గొప్ప విషయాన్ని, ఆ మాటకొస్తే దేశంలోనే మరే రాష్ట్రంలో చేయని అంత గొప్ప కార్యక్రమ వివరాలను హైకమాండ్ కు చేరవేసుందుకు కూడా ఆయన సమయం వెచ్చించినట్టు సమాచారం.

**కృతజ్ఞత సభకు ఆహ్వానం..**

వరంగల్ వేదికగా ప్రకటన వెలువరించిన రుణమాఫీ విజయవంతంతో కృతజ్ఞత సభ నిర్వహణకు రేవంత్ ప్లాన్ చేశారు. ఇప్పటికే సందర్భం వచ్చినప్పుడల్లా అదే విషయాన్ని చెప్పినా తాజాగా ఢిల్లీ పర్యటనతో దానిపై స్పష్టత తెచ్చినట్టు తెలుస్తోంది. ఈ నెల 20, లేదంటే 24వ తేదీన స్వయంగా సోనియాతో కలిసి రాహుల్ వరంగల్ వేదికగా రైతులను ఉద్దేశించి ప్రసంగించే కార్యక్రమానికి ముహూర్తం ఫిక్స్ చేశారు. తమపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన అన్నదాతలతో సహా ఓటర్లందరికీ రుణపడి ఉంటామని తెలిపేలా సభను అట్టహాసంగా నిర్వహించడానికి ప్లాన్ రూపొందించారు. అందుకే ఢిల్లీ పర్యటనకు వెళ్లిన రేవంత్ అధినేత్రి సోనియా, రాహుల్ తో పాటు ఖర్గే వంటి ప్రముఖులను ఆహ్వానించి వచ్చారు.

**నిరాశలో ఆశావహులు..**

పలు పదవుల భర్తీకి ఢిల్లీ పెద్దల అనుమతికి వెళ్లిన సీఎం తిరిగి రావడంతో ఆశావహులు తీవ్ర నిరాశకు గురయ్యారు. రాజ్యసభ ఎన్నికల తర్వాతనే పదవుల పంపకం పై చర్చ ఉంటుందని, సెప్టెంబర్ 3న 9 రాష్ట్రాలకు చెందిన 12 రాజ్యసభ సీట్లకు ఎన్నికలు ఫలితాలు ఉన్నందునా పీసీసీ, మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పంపకం మళ్లీ వాయిదా పడినట్టు తెలియడంతో అంతా ఉసూరు మన్నారు. సెప్టెంబర్ 3 తర్వాతనే పదవులపై ఏఐసీసీ నిర్ణయం ఉంటుందని, అప్పటి వరకు ఆగాల్సిందేనని తెలియడంతో ఇంకా ఏమేమి పరిణామాలు చోటు చేసుకుంటాయోనని ఎదురు చూస్తున్న వారు ఒకింత ఆందోళనకు గురవుతున్నారు.

# మీ విజన్ అద్భుతం..

- సీఎం రేవంత్‌రెడ్డికి ఫాక్స్‌కాన్ సీఈవో కితాబు
- ఫోర్త్ సిటీలోనూ పెట్టుబడులకు సుముఖం
- త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తానని వెల్లడించిన యంగ్ లియూ



**జనపదం, ఢిల్లీ:** ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లతో పాటు అన్ని రంగాల్లో విస్తరించే సత్తా హైదరాబాద్ నగరానికి ఉందని అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. త్వరలోనే తన బృందంతో కలిసి హైదరాబాద్ నగరాన్ని సందర్శిస్తానని తెలిపిన ఆయన ఫోర్త్ సిటీ ఏర్పాటులో మీ విజన్ అద్భుతమని కితాబిచ్చారు. ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ నేతృత్వంలోని ఫాక్స్ కాన్ ప్రతినిధి బృందం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన అధికారిక నివాసంలో శుక్రవారం ఉదయం సమావేశమైంది. హైదరాబాద్ నగరానికి ఉన్న చరిత్ర.. పారిశ్రామిక సంస్థల విస్తరణకు ఉన్న అనుకూలత, అద్భుతమైన వాతావరణ పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ బృందానికి వివరించారు. 430 ఏళ్ల కింద పునాది రాయి పడిన హైదరాబాద్ కాలక్రమంలో మూడు నగరాలుగా అభివృద్ధి చెందిన తీరును ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక అభివృద్ధిలో వైరుధ్యాలు లేకపోవడంతోనే హైదరాబాద్ వేగంగా పురోగతి చెందుతోందన్నారు.. ఆ అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టించేందుకే తాము ప్రస్తుత ప్రపంచ అవసరాలకు తగినట్లు ఫ్యూచర్ సిటీ పేరుతో నాలుగోన గరానికి (ఫోర్త్ సిటీ) రూపకల్పన చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఫోర్త్ సిటీలో విద్యా, వైద్యం, క్రీడా, ఎలక్ట్రానిక్స్-ఎలక్ట్రికల్, స్కిల్ డెవలప్‌మెంట్ ఇలా బహుముఖంగా అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ప్రస్తుత ప్రపంచానికి అవసరమైన స్కిల్స్‌ను యువతకు అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నామన్నారు. నవ తరం పరిశ్రమల అవసరాలు, వాటికి అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్తులో ఆయా పరిశ్రమల అవసరాలు తీర్చే మానవ వనరులను అందించేందుకు అవసరమైన సిలబస్ రూపకల్పనలో ప్రముఖ పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహేంద్రను ఛైర్మన్‌గా, మరో పారిశ్రామిక వేత్త శ్రీనివాస రాజును వైస్ ఛైర్మన్‌గా నియమించామని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్), రీజినల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్)తో పాటు హైదరాబాద్‌కు ఉన్న అన్ని అనుకూలతలను రేవంత్ రెడ్డి వారికి వివరించారు.

**ఫోర్త్ సిటీలో ఫాక్స్ కాన్ పరిశ్రమలు**

ఫోర్త్ సిటీలో ఫాక్స్ కాన్ సంస్థ పరిశ్రమలు పెట్టేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వడంతో పాటు అవసరమైన మద్దతు అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూకి హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ బృందం అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించి దిగ్గజ పారిశ్రామిక సంస్థలతో జరిపిన చర్చలు, చేసుకున్న ఒప్పందాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఛైర్మన్ యాంగ్ లియూకి వివరించారు.

**రేవంత్ రెడ్డికి అభినందన**

ఫోర్త్ సిటీ రూపకల్పనలో ముఖ్యమంత్రి దార్శనికత, పారిశ్రామిక అనుకూల విధానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. ఫోర్త్ సిటీతో పాటు పారిశ్రామిక అనుకూల విధానాల్లో మీ విజన్ అద్భుతంగా ఉందంటూ యాంగ్ లియూ రేవంత్ రెడ్డిని అభినందించారు. తాను సాధ్యమైనంత త్వరలోనే హైదరాబాద్ ను సందర్శిస్తానని తెలిపారు. అంతకుముందే తమ చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్, సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ నేతృత్వంలోని బృందం హైదరాబాద్ వస్తుందని చెప్పారు. భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్) జయేష్ రంజన్, ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ ఎక్స్‌టర్నల్ ఎంగేజ్‌మెంట్), ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ డాక్టర్ ఎస్కే శర్మ, ఫాక్స్ కాన్ నుంచి సంస్థ ఎస్బీజీ ప్రెసిడెంట్ బాబ్ చెన్ , సీబీజీ జీఎం జొ వూ, చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్ , సీఎస్‌బీజీ డిప్యూటీ జీఎం సూ, షౌ కూ, సీ-గ్రూప్ మేనేజర్ సైమన్ సంగ్ , సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లోకి కారు..

- బీఆర్ఎస్ విలీనం తథ్యం..
- పెద్దలందరికీ పదవుల పంపకం ఆల్రెడీ అయ్యింది..
- కేసీఆర్ కు ఏఐసీసీ, కేటీఆర్ పీసీసీ చీఫ్..?
- కవితకు రాజ్యసభ సీటు..?
- పొత్తులతో పదవులు పంచుకున్న చరిత్ర ఆ పార్టీలది..
- కవిత బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధం..?
- విలీనం చేసుకుంటే బెయిల్ వస్తుందనడం మూర్ఖత్వం
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**జనపదం, ఢిల్లీ :** అతి త్వరలో కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం తథ్యమని, కేసీఆర్ కు ఏఐసీసీ, కేటీఆర్ కు పీసీసీ చీఫ్, కవితకు రాజ్యసభ సీటు ఖాయమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. మంత్రి బండి శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పొత్తులు పెట్టుకుని పదవులు పంచుకున్న చరిత్ర ఆ పార్టీలదన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇప్పటికే లోపాయికారిగా చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ లను అరెస్టు చేయలేదన్నారు. అది నిజం కాకపోతే వెంటనే అరెస్టు చేయాలన్నారు. వాళ్ల వ్యవహారం నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తానన్నట్లుంది మండిపడ్డారు.

**బెయిల్ తో సంబంధమేమి..?**

కవిత బెయిల్ కు, బీజేపీకి సంబంధం ఏమిటని బండి ప్రశ్నించారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనమవుతుందని, అందులో భాగంగానే కవితకు బెయిల్ రాబోతుందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. బీఆర్ఎస్ ను విలీనం చేసుకుంటే బెయిల్ వస్తుందనడం మూర్ఖత్వమన్నారు. బెయిల్ ఇవ్వాలా..? వద్దా..? అనేది న్యాయ స్థానం పరిధిలోని అంశం అన్నారు. ఆ మాటకొస్తే సిసోడియాకు ఆప్ పార్టీని బీజేపీలోనే విలీనం చేసుకుంటేనే బెయిల్ వచ్చిందా అన్నారు. ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతూ రాజకీయ లబ్ధి కోసం గౌరవ న్యాయస్థానంపై బురద చల్లి కోర్టుల ప్రతిష్టను తగ్గించడం దుర్మార్గం అన్నారు. బీజేపీని బదనాం చేసేందుకు కాంగ్రెస్ నేతలు దిగజారి మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.



**బీఆర్ఎస్ ది ముగిసిన అధ్యాయం..**

బీఆర్ఎస్ దిముగిసిన అధ్యాయమని బండి అన్నారు. ప్రజలు ఛీత్కరించిన ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్ ను విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ తహతహలాడుతోందని, పథకం ప్రకారమే ఆ పార్టీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నదన్నారు. గతంలోనూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవడంతోపాటు మంత్రి పదవులు పంచుకున్న చరిత్ర కాంగ్రెస్ కు ఉందన్నారు. అందుకే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ సహా అనేక అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడ్డ కేసీఆర్, కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు జైలుకు వెళ్లకుండా కాపాడుతున్నదన్నారు. రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ నేతలకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వేల కోట్ల రూ పాయల అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ కేసీఆర్, కేటీఆర్ ను జైలుకు పంపాలని, ఆస్తులను జప్తు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దాగుడుమూతలాడుతు న్న కాంగ్రెస్, బీఆ ర్ఎస్ లకు ప్రజలుగుణపాఠం చెప్పేం దుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# 24 గంటలపాటు వైద్య సేవలు బంద్..

- ప్రకటించిన ఐఎంఏ
- అత్యవసర సేవలకు మినహాయింపని వెల్లడి
- కోల్ కతాలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారానికి నిరసన ..
- రాష్ట్రంలో అశాంతిని సృష్టించడానికేనన్న సీఎం మమత




**జనపదం, బ్యూరో :** కోల్‌కతాలో గల జూనియర్ డాక్టర్ పై అత్యాచార, హత్య ఘటనకు నిరసన శనివారం దేశ వ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటించింది. 17వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల వరకూ 24 గంటల పాటూ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. అయితే అత్యవసర సేవలకు మినహాయింపు ఉంటుందని తెలిపింది. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి ప్రకటన విడుదల చేసింది.

**స్తంభించిన వైద్య సేవలు..**

జూనియర్ డాక్టర్ హత్యాచారం కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. గత ఏడు రోజుల నుంచి ఆరోగ్య సేవలు స్తంభించగా, తమ సహచర విద్యార్థినికి న్యాయం చేయాలంటూ జూనియర్ డాక్టర్లు ఆందోళన కొనసాగిస్తున్నారు. చాలా ప్రభుత్వ దవాఖానలలో ఇప్పటికే ఔట్ పేషంట్, అత్యవసర సేవలు నిలిచిపోవడంతో సేవలందక రోగులు అల్లాడుతున్నారు. కాగా, దవాఖానను గురువారం సందర్శించిన గవర్నర్ బోస్ ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లతో మాట్లాడారు.

**అర్ధరాత్రి దుండగుల విధ్వంసం**

మరోవైపు జూనియర్ డాక్టర్ హ త్యాచార ఘటనపై అర్ధరాత్రి పశ్చిమబెంగాల్ అట్టుడికింది. 'స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి మహిళల స్వా తంత్ర్యం కోసం' అంటూ నిర్వహించిన ఆందోళన హింసాత్మకంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల మహిళలు అర్ధరాత్రి నిరసన వ్యక్తం చేశారు. నిరసనకారులుగా పేర్కొంటూ సుమారు 40 మంది గుంపు గురువారం అర్ధరాత్రి ఆర్‌జీ కార్ హాస్పిటల్‌లోకి చొరబడి విధ్వంసం సృష్టించారు. దవాఖాన ప్రాంగణంలోకి చేరుకున్న ఆందోళనకారులు ఎమర్జెన్సీ విభాగాన్ని, నర్సింగ్ స్టేషన్, మందుల స్టోర్, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. అక్కడ విధి నిర్వహణలో ఉన్న పోలీసులపైకి రాళ్లు రువ్వారు. ఆందోళనకారులను అదుపుచేయడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. తొమ్మిది మం దిని అదుపులోకి తీసుకున్నారు. తమకు రక్షణ కల్పించాలంటూ నర్సులు ఆందోళన చేశారు. తామ చేస్తున్న ఆందోళనను నైతికంగా దెబ్బతీయడానికే దవాఖానపై దాడి చే శారని, అయితే న్యాయం కోసం తమ ఆందోళన కొనసాగుతుందని డాక్టర్లు స్పష్టం చేశారు.

**అశాంతిని సృష్టించడానికే ..**

రాష్ట్రంలో అశాంతిని సృష్టించడానికి సీపీఐ(ఎం), బీజేపీ ఈ విధ్వంసానికి పాల్పడ్డాయని సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. తాను ఈ విషయంలో విద్యార్థులు, ఆందోళన చేస్తున్న డాక్టర్లను తప్పుబట్టడం లేదని అన్నారు. ఆర్‌జీ కార్ దవాఖానలో విధ్వంసం సృష్టించింది బయటివారేనని ఆమె అన్నారు. బాధిత మహిళా డాక్టర్‌కు న్యాయం జరగాలని కోరుకుంటున్నానన్నారు.



# రేవంత్ తీరు జుగుప్సాకరం..

- సీఎం మాటలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి.
- ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు

**జనపదం, హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. ఆయన భాష తెలంగాణ ప్రజలు సిగ్గుపడేలా ఉందని, సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభానికి వెళ్లి అటువంటి వ్యాఖ్యలు చేయడం ఏంటని నిలదీశారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా హాల్ లో ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, తాత మధు మీడియాతో కలిసి మా ట్లాడారు. రైతులకు లాభం జరగాలని కేసీఆర్ ఆ ప్రాజెక్ట్ నిర్మించారని తక్కెళ్లపల్లి రవీందర్ రావు అన్నారు. ఆ ప్రాజెక్ట్ ప్రారంభానికి వెళ్లి రైతులను ఉద్దేశించి మాట్లాడాలని, అంతేగానీ, రేవంత్ రెడ్డి సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ఉద్యమాన్ని నడిపి, 60 లక్షల సభ్యత్వం ఉన్న పార్టీని నడుపుతున్న కేసీఆర్, హరీశ్ రావును ఉద్దేశించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని తక్కెళ్లపల్లి చెప్పారు. ఇచ్చిన హామీలు, రెండు లక్షల ఉద్యోగాలు, రెండు లక్షల రుణం మాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్ రావు అన్నారు. మరి ఆ హామీలను అమలు చేశారా అని నిలదీశారు. వాటిని అమలు చేయకపోగా ఇష్టానుసారంగా హరీశ్ ను తిడుతున్నారన్నారు. .

**గ్రామాలకు వెళ్తే తెలుస్తది...**

కేసీఆర్ రూ.లక్ష లోపు రుణాలు మాఫీ చేస్తే కేటాయించింది రూ.17 వేల కోట్లేనని, అయితే సీఎం రేవంత్ రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తానని కేటాయించినది కూడా 17 వేల కోట్లేనని ఇదెలా సాధ్యమని ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. కాంగ్రెస్ నేతలు గన్‌మెన్లను పక్కన బెట్టి గ్రామాలకు వెళ్లి, సదస్సులు పెట్టి రుణమాఫీ పై చర్చించాలని, అప్పుడు తెలుస్తుంది రైతుల్లో ఉన్న ఆగ్రహం ఎంతోనని అన్నారు. మాజీ మంత్రి ఆరు గ్యారంటీలు, రూ.2 లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోగా పూర్తి చేస్తే రాజీనామా చేస్తానన్నారని, రాజీనామా లేఖను గతంలో గన్ పార్కు వద్ద మీడియాకు ఇచ్చారన్నారు. అయితే హరీష్ రావు ఆ లేఖ లో పేర్కొన్న ఏ ఒక్క అంశాన్ని సీఎం రేవంత్ అమలు చేయలేదని, అలాంటపుడు హరీష్ రావును రాజీనామా అడిగే హక్కు రేవంత్ కు ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రజా పాలన అని చెప్పి సీఎం రేవంత్ నిన్న ఖమ్మంలో ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారన్నారు. అన్ని పార్టీల వాళ్ళను పోలీసులు అరెస్టు చేశారని, కంచెలు తొలగించడమంటే ఇదేనా అన్నారు. పీసీసీ హోదా లో ఆయనకు నచ్చినట్లు ఉంటే ఏం ఫరవా లేదు కానీ, రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఎలా మాట్లాడాలో తెలుసుకోవన్నారు. సీఎం పదవిలో ఉండి అంత చిల్లరగా మాట్లాడితే తెలంగాణ పరువు పోతుందని, ముఖ్యమంత్రి పదవి స్థాయిని దిగజార్చేలా ఆయన తీరు ఉండడం సిగ్గుచేటన్నారు.

# విలీనం..

**(మొదటిపేజీ తరువాయి)** బీఆర్ఎస్ పార్టీ విలీనం జరగబోతోందని వివరిస్తున్నారు. అప్పుడంటే పదవి వ్యామోహమో., విలీన అవసరం లేకనోగానీ మాటతప్పిన కేసీఆర్ ఇప్పుడు తప్పని సరి పరిస్థితుల్లో ఆ పనికి శ్రీకారం చుట్టబోతున్నారని బండి తెలుపుతున్నారు. ఇలా సీఎం రేవంత్, కేంద్రమంత్రి బండి ఎవరికి వారుగా బీఆర్ఎస్ విలీనంపై ప్రకటనలు చేస్తూనే ఉన్నారు.

**గవర్నర్ గా కేసీఆర్..**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు గవర్నర్ పదవి దక్కబోతోందని, కేటీఆర్ కేంద్ర మంత్రి బాధ్యతలు స్వీకరించబోతున్నట్టు సీఎం మాటలతో తెలిసిపోతోంది. కేటీఆర్ ఢిల్లీలో మకాం వేయడం, పెద్దలను గుట్టు చప్పుడు కాకుండా కలువడం వెనక మర్మం ఇదే అని సీఎం బహిరంగంగానే పేర్కొంటున్నారు. బీజేపీలో చేరితో వెంటనే కవితకు బెయిల్ కూడా వస్తుందని, హరీష్ రావు అసెంబ్లీలో కమలం పార్టీ వ్యవహారాలు చూసే బాధ్యతలు నిర్వర్తించబోతున్నాడని జోస్యం చెబుతున్నారు.

**పీసీసీ చీఫ్ గా కేటీఆర్..?**

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ గా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నియామకం కాబోతున్నాడని కేంద్రమంత్రి సంజయ్ పేర్కొన్నారు. సోనియాతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులతో బీఆర్ఎస్ పెద్దలు టచ్ లో ఉన్నారని, అన్ని విషయాలపై సంప్రదింపులు జరుగుతున్నాయని, త్వరలోనే డిక్లరేషన్ జరుగబోతోందని ఆయన తెలుపడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.

**ఇంతకీ నిజమేనా..?**

బీఆర్ఎస్ విలీనంపై జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీలు ఎవరికి వారుగా చేస్తున్న ఆరోపణలు నిజమేనా అనే మీమాంస పరిశోధనలను సైతం ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. కవిత జైలుకు వెళ్లి సుమారు ఆరు నెలలు కావస్తున్నా బెయిల్ రాకపోవడంతో ఇక నేషనల్ గా తమ బలం పనిచేయడం లేదనే క్లారిటీకి బీఆర్ఎస్ లీడర్లు వచ్చినట్టు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం, పార్లమెంట్ లో కనీసం బోణీ కూడా కొట్టకపోవడంతో ఇప్పటికి చాపచుట్టేయాల్సిన అవసరం తప్పకపోతోందనే ఆలోచనతోనే పెద్ద పార్టీల వైపు చూస్తున్నట్టు వినికిడి. నిప్పులేనిదే పొగరాదన్నట్టుగా, ఎంతోకొంత అలాంటి ఆలోచన లేకపోతేనే ఇలాంటి పుకార్లు షికారు చేయడం సాధ్యమయ్యే పనేనా అని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**మెర్జింగ్ మానియా..?**

ఏది ఏమైనా ఇప్పుడు అధికారం., ప్రతిపక్షం అనే వ్యతిరేఖ కోణంలో విలీనమే అంతిమం అనే ట్రెండ్ నడుస్తున్నట్టుగా అనిపిస్తోంది. ప్రాంతీయ పార్టీల మనుగడకు జాతీయ పార్టీలు ఊతమందించే రోజులు అంతగా లేకపోవడం, కష్టకాలంలో ఒంటరిగా మారాల్సిన పరిస్థితులు స్థానిక పార్టీలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. బీఆర్ఎస్ విలీనం అవుతుందో లేదో తెలియదుగానీ రాష్ట్రంలో ప్రతి ఒక్కరి మదిలో మెర్జింగ్ మానియా గింగిరీలు కొడుతున్నది. అది బీజేపీతోనా.., కాంగ్రెస్ తోనా.. అనేది స్ప ష్టత లేకున్నా , జరుగుతుందా.., పుకారా.. అనేది తేలకున్నా మెర్జింగ్ అంశం హాట్ టాపిక్ గా మారింది.

# గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష షెడ్యూల్‌లో స్వల్ప మార్పు..

**అరగంట ముందేఎగ్జామ్స్!**




**జనపదం, ఎడ్యుకేషన్ :** రాష్ట్రంలోని గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్ణయించాలని ఇప్పటికే టీజీపీఎస్సీ షెడ్యూల్ విడు దల చేసింది. కాగా, తాజాగా పరీక్ష సమయంలో మార్పులు చేసింది. గతంలో నిర్ణయించిన సమయం కన్నా అరగంట ముందుగానే పరీక్ష నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జూన్ 12న జారీ అయిన నోటిఫికేషన్ ప్రకారం.. గ్రూప్ మెయినస్ పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరగాల్సి ఉంది. ఈ సమయాన్ని అరగంట ముందుకు జరిపామని వెల్లడించారు.. అభ్యర్థుల సౌకర్యార్థం ప్రధాన పరీక్షల నమూనా జవాబు పత్రాన్ని ఆగస్టు 17 నుంచి టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. జవాబు పత్రం, హాల్ టికెట్‌పై ముద్రించిన సూచనలను అభ్యర్థులు



# స్విస్ కోర్టుకు వినేశ్ కేసు

**జనపదం, స్పోర్ట్స్:** వినేశ్ ఫొగట్ అప్పీల్‌ను క్రీడా మధ్యవర్తిత్వ న్యాయస్థానం (కాస్) అడ్‌హాక్ డివిజన్ ఆర్బిట్రేటర్ జస్టిస్ అనాబెల్ బెనెట్ బుధవారం కొట్టివేశారు. కాస్ తీర్పుపై 30 రోజుల్లోగా స్విస్ ఫెడరల్ ట్రిబ్యునల్‌లో అప్పీలు చేస్తామని ఆయన తెలిపారు. స్విట్జర్లాండ్‌లోని స్విస్ ఫెడరల్ కోర్టుకు వెళ్లే విషయంలో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే తమకు మార్గదర్శనం చేస్తారని విదుష్పత్ తెలిపారు. అక్కడ తీర్పు అనుకూలంగా వస్తే..వినేశ్‌కు రజత పతకం అందజేస్తారు. తీర్పునకు సంబంధించి సింగిల్ లైన్ ఆర్డర్ కాపీ మాత్రమే వచ్చిందని పారిస్ కోర్టులో వినేశ్ కేసుపై భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) తరఫున వాదించిన సీనియర్ న్యాయవాదుల్లో ఒకరైన విదుష్పత్ సింఘానియా శుక్రవారం తెలిపారు. తీర్పును ఎందుకు కొట్టి వేశారో సింగిల్ ఆర్డర్ కాపీలో లేదని చెప్పారు.



# బహుమతుల విలువ రూ.50,000 దాటితే పన్ను

**జనపదం, స్పోర్ట్స్:** ఒలింపిక్ పతక విజేతలు ప్రైవేట్‌గా అందుకున్న బహుమతుల విలువ రూ.50,000 దాటితే పన్ను చెల్లించాలి. ఒలింపిక్స్, కామన్వెల్త్, ఆసియా క్రీడల పతక విజేతలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నగదు పురస్కారాలు, బహుమతులకు పన్నుల నుంచి మినహాయింపు ఉందని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (CBDT) 2014లో పేర్కొంది. అయితే ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నుంచి స్వీకరించిన నగదు లేదా బహుమతుల మొత్తం విలువ రూ.50,000 దాటితే పన్ను విధిస్తారు. ఇవి 'ఇతర వనరుల నుంచి వచ్చే ఆదాయం' విభాగంలోకి వస్తాయని ఓ అధికారి తెలిపారు.



# షకీబ్ తనను మోసం చేయలేదు

**జనపదం, స్పోర్ట్స్:** క్రికెటర్ షకీబ్ అల్ హసన్ తనను మోసం చేయలేదన్న భార్య ఉమ్మీ అహ్మద్. బంగ్లాదేశ్ స్టార్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్ తన భార్యను మోసం చేశాడనే వార్తలు నెట్టింట్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ వార్తల నేపథ్యంలో తాజాగా షకీబ్ భార్య ఉమ్మీ అహ్మద్ శిశిర్ తీవ్రంగా స్పందించారు. ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పారు. ఇలాంటి అసత్య ప్రచారాలను వ్యాప్తి చేయొద్దని ఆమె కోరారు. భర్తగా, తండ్రిగా షకీబ్ తన బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తున్నాడని తెలిపింది. పాక్, బంగ్లా మధ్య టెస్టు సిరీస్ ఆడేందుకు షకీబ్ పాక్ కు వెళ్ళాడు.



# పారా ఒలింపిక్స్ కోసం పారిస్ మరోసారి ముస్తాబు

**జనపదం, స్పోర్ట్స్:** పారిస్ వేదికగా పారా ఒలింపిక్స్‌కు కోసం జోరుగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఆగస్ట్ 28 నుంచి ఈ క్రీడలు ప్రారంభం కానున్నాయి. ఇక భారత్ నుంచి 84 మంది అథ్లెట్లు పోటీపడనున్నారు. అయితే పారా ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో భారత పతాక ధారులుగా భాగ్యశ్రీ జాధవ్, సుమిత్ అంతిల్‌ను ఎంపిక చేస్తూ తాజాగా ఐవోఏ అనౌన్స్ చేసింది. మహారాష్ట్రకు చెందిన భాగ్యశ్రీ జాదవ్ షాట్‌పుట్ క్రీడాకారిణి. ఎఫ్ 34 కేటగిరీలో మంచి ఫామ్‌లో ఉంది. జావెలిన్‌త్రో స్టార్ సుమిత్ అంతిల్ ఎఫ్ 64 కేటగిరీలో వరల్డ్ రికార్డు సాధించాడు. టోక్యో ఒలింపిక్స్‌లో 68.55 మీటర్లు త్రో చేశాడు. ఇక గత టోక్యో పారా ఒలింపిక్స్‌లో 54 మంది భారత్ నుంచి బరిలోకి దిగగా, అందులో 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలు వచ్చాయి. మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది. ఈసారి మరిన్ని పతకాలు లక్ష్యంగా భారత్ బరిలోకి దిగనుంది.




### ఇండియన్ అథ్లెట్స్

**అథ్లెటిక్స్:** దీప్తి జీవాంజి, శైలేశ్ కుమార్, సుమిత్ అంతిల్, సందీప్, అజీత్ సింగ్, సుందర్ సింగ్ గుర్జార్, రింకు, నవ్‌దీప్, యోగేశ్ కథునియా, ధరంబిర్, అమిత్ కుమార్, రామ్ పాల్, మరియప్పన్ తంగవేలు, నిషాద్ కుమార్, రవి రొంగలి, శరద్ కుమార్, సచిన్ సర్జేరావు ఖిలారి, ప్రవీణ్ కుమార్, మహమ్మద్ యాసెర్, రోహిత్ కుమార్, ప్రీతి పాల్, భాగ్యశ్రీ మాధవ్‌రావు జాధవ్, మను, సందీప్ సంజయ్ గుర్జార్, అరవింద్, దీపేశ్ కుమార్, ప్రవీణ్ కుమార్, దిలీప్ మహదు గవిట్, సోమన్ రానా, హొకటో సేమ, సాక్షి కసానా, కరమ్ జ్యోతి, రక్షిత రాజు, అమిషా రావత్, భవనాబెన్, సిమ్రన్, కంచన్ లఖాని.

**ఆర్చరీ:** రాకేశ్ కుమార్, శ్యామ్ సుందర్ స్వామి, హర్విందర్ సింగ్, పూజ, సరిత, షీతల్ దేవి

**బ్యాడ్మింటన్:** మనోజ్ సర్కార్, కృష్ణ నగర్, నితేశ్ కుమార్, శివరాజన్ సోలైమలై, సుహాస్ యతిరాజ్, సుకాంత్ కాదమ్, తరుణ్, మానసి జోషి, మన్‌దీప్ కౌర్, పాలక్ కోహ్లీ, మనీషా రామదాస్, తుల సిమతి మురుగేశన్, నిత్యశ్రీ శివన్.

**కనోా:** ప్రాచీ యాదవ్, యశ్ కుమార్, పూజా ఝా

**సైక్లింగ్:** జ్యోతి గడేరియా,అర్షద్ షైక్

**బ్లైండ్ జూడో:** కోకిలా, కపిల్ పర్మార్

**పవర్ లిఫ్టింగ్:** అశోక్, శకినా ఖతున్, పరమ్‌జీత్ కుమార్, కస్తూరి రాజమణి

**రోయింగ్:** నారాయణ కొంగనపల్లె, అనిత

**షూటింగ్ :** శ్రీహర్ష దేవరద్ది రామకృష్ణ, అమిత్ అహ్మద్ భట్, సిద్ధార్థ్ బాబు, అవని లేఖర, మోనా అగర్వాల్, మనీశ్ నర్వాల్, రుబినా ఫ్రాన్సిస్, రుద్రాంక్ష్ ఖండేల్‌వాల్, స్వరూప్ మహవీర్, నిహాల్ సింగ్

**స్విమ్మింగ్:** సుయాశ్ నారాయణ్ జాధవ్

**టేబుల్ టెన్నిస్:** సోనాల్‌బెన్ పటేల్, భవినాబెన్ పటేల్



# మరో ఏడాది ఎన్‌సీఏ చీఫ్‌గా లక్ష్మణ్




**జనపదం, స్పోర్ట్స్:** మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) చీఫ్‌గా మరో ఏడాదికాలం కొనసాగనున్నాడు. అతడి మూడేళ్ల పదవీకాలం వచ్చే నెలతో ముగియనుంది. మరోవైపు బెంగళూరు శివారులో అత్యంత ఆధునికంగా నిర్మిస్తున్న నూతన ఎన్‌సీఏ ముగింపు దశకు చేరింది. ఇందులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మూడు క్రికెట్ స్టేడియాలు, 45 ప్రాక్టీస్ పిచ్‌లు, ఇండోర్ క్రికెట్ పిచ్‌లు, ఒలింపిక్ ప్రమాణాలతో కూడిన స్విమ్మింగ్‌పూల్, రిహాబిలిటేషన్ సెంటర్ ఉన్నట్టు బీసీసీఐ కార్యదర్శి జైషా ఎక్స్‌లో ఫొటోలను షేర్ చేశాడు.

**ఒలింపిక్ అథ్లెట్లు కూడా..**

కొత్త ఎన్‌సీఏలో వసతులను క్రికెటర్లే కాకుండా స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా సహా ఇతరులు కూడా వినియోగించుకోవచ్చని జైషా తెలిపాడు.

## CINEMA NEWS సినిమా పదం



# ఆర్మీ ఆఫీసర్‌గా డార్లింగ్..

కల్కితో భారీ విజయాలను సొంతం చేసుకున్న ప్రభాస్ ప్రస్తుతం రాజాసాబ్ సినిమా షూటింగ్ దశలో ఉంది. అతి త్వరలోనే రాజాసాబ్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని దర్శకుడు మారుతి ప్రయత్నాలు చేస్తున్నాడు. విభిన్న చిత్రాలను తెరకెక్కిస్తూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంటున్న హను రాఘవపూడి సినిమాలో ప్రభాస్ నటించపోతున్నాడు. అయితే ప్రభాస్ ను ఆర్మీ ఆఫీసర్ గా చూస్తామనే వార్తలు గత కొన్ని రోజులుగా వస్తున్నాయి. ఈ సినిమా రేపు అంటే ఆగస్టు 17న పూజా కార్యక్రమాలతో ప్రారంభించబోతున్నారు. ఆ తదుపరి రోజు ఆగస్టు 18 న రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టనున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.



# ఓటీటీలో రాయన్

**తమిళ స్టార్ హీరో ధనుష్** దర్శకత్వం వహించి, నటించిన 50 వ చిత్రం'రాయన్'. బాక్సాఫీస్ దగ్గర మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు తమిళ్‌తో పాటు తెలుగులోనూ మంచి రెస్పాన్స్ దక్కింది. ఈ చిత్ర ఓటీటీ స్ట్రీమింగ్ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ సొంతం చేసుకుంది. ఇక ఈ సినిమాను ఆగస్టు 23న ప్రైమ్‌లో స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు తాజాగా అనౌన్స్ చేశారు. సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్, అపర్ణ బాలమురళి, వరలక్ష్మీ శరత్ కుమార్ వంటి మేటి నటీనటులు యాక్ట్ చేశారు. ఈ సినిమాకు ఏఆర్.రెహమాన్ సంగీతం అందించారు.

# భైర వచ్చేసాడు..

ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న సెన్సేషనల్ ప్రాజెక్ట్ 'దేవర'. సినిమాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ అలాగే నటుడు సైఫ్ అలీఖాన్ లు టాలీవుడ్ కి పరిచయం అవుతుండగా నేడు సైఫ్ బర్త్ డే కానుకగా అయితే మేకర్స్ ఒక ఇంట్రెస్టింగ్ గ్లింప్స్ ని ఇప్పుడు విడుదల చేశారు. మరి ఇందులో సైఫ్ అయితే అదరగొట్టాడు అని చెప్పాలి. దేవర ని ఢీ కొట్టే పవర్ఫుల్ విలన్ లా సైఫ్ తన పాత్రలో కనిపిస్తున్నాడు. రెండు డిఫరెంట్ పాత్రలలో సైఫ్ కనిపిస్తున్నాడు. గ్లింప్స్ లో అనిరుద్ ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా బావుంది. మొత్తానికి అయితే విలన్ ని కూడా కొరటాల ఓ రేంజ్ లోనే ప్లాన్ చేసాడని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ నిర్మాణం అందిస్తుండగా ఈ సెప్టెంబర్ 27న సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.





# బ్రహ్మ ఆనందం

ఎవర్ గ్రీన్ కామెడీ స్టార్ డా. బ్రహ్మానందం నటించిన తాజా చిత్రం 'బ్రహ్మ ఆనందం' త్వరలో విడుదలకు రానుంది. ఈ సినిమాలో బ్రహ్మీతో పాటు ఆయన కుమారుడు రాజా గౌతమ్ తాతా మనవళ్లుగా నటించారు. బ్రహ్మానందం ఫస్ట్ లుక్ కొద్దిసేపటి క్రితం విడుదలైంది. ఆయనలో కామిక్ టైమింగ్ ఎక్కడా మిస్ కాలేదు. ఈ పోస్టర్ లో బ్రహ్మీ ఎంతో ట్రెడిషనల్ గా పంచెకట్టులో కనిపించారు. సంక్రాంతి అల్లుడులా జెరీ అంచు సిల్కు చొక్కా తొడుక్కుని షేడ్స్ ధరించి ఎంతో స్టైలిష్ గా కనిపించాడు. తెల్ల పంచె గోల్డ్ చొక్కా అద్భుతంగా కుదిరాయి. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో అతను ఇంట్లోకి రాజాలా ప్రవేశిస్తున్నట్టు కనిపిస్తోంది. మరోసారి బ్రహ్మీలోని కామిక్ కోణాన్ని ప్రేక్షకులు చూడబోతున్నారు. పోస్టర్ ఆసక్తిని పెంచింది. ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ ఆగస్ట్ 19న విడుదల కానుంది. ఆర్‌విఎస్ నిఖిల్ దర్శకత్వంలో స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్‌కల్ కథానాయికలు. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించనున్నారు.








# జాతీయ చలనచిత్ర అవార్డులు

70వ జాతీయ చలనచిత్ర అవార్డులను కొద్దిసేపటి క్రితమే కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవార్డుల్లో దక్షిణాది చిత్రాల హవా కొనసాగింది. 2022లో ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్న చిత్రాలు పలు విభాగాల్లో అవార్డులను దక్కించుకున్నాయి. మరి అవార్డులు దక్కించుకున్న వారి జాబితా ఈ కింది విధంగా ఉంది.

- ఉత్తమ తెలుగు ఫిల్మ్ - కార్తికేయ-2
- ఉత్తమ నటుడు - రిషభ్ శెట్టి (కాంతార)
- ఉత్తమ నటి - నిత్యా మీనన్ (తిరుచిత్రమ్ బలం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్ప్రెస్)
- బెస్ట్ డైరెక్టర్ - సూరజ్ (ఉంచాయ్)
- బెస్ట్ కొరియోగ్రాఫర్ - జానీ మాస్టర్, సతీశ్ కృష్ణన్
- బెస్ట్ యాక్టర్ ఇన్ సపోర్టింగ్ రోల్ - పవన్ రాజ్ మల్హోత్రా (ఫౌజా)
- బెస్ట్ యాక్ట్రెస్ ఇన్ సపోర్టింగ్ రోల్ - నీనా గుప్తా(ఉంచాయ్)
- బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ - శ్రీపత్ (మళ్లికాపురం)
- ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్ మేల్ - అర్జీత్ సింగ్ (కేసరియా సాంగ్)
- ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్ ఫీమేల్ - బాంబే జయశ్రీ
- బెస్ట్ సినిమాటోగ్రఫీ - రవి వర్మ (పొన్నియన్ సెల్వన్-1)
- ఉత్తమ సంగీతం - ప్రీతమ్ (బ్రహ్మాస్త్ర)
- ఉత్తమ నేపథ్య సంగీతం - ఏఆర్ రెహమాన్ (పొన్నియిన్ సెల్వన్-1)